తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
12 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :







# ప్రశాంతంగా పోలింగ్...

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 11 (జనం సాక్షి); మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జోగులాంబ గద్వాల జిల్లాలోనీ నాలుగు మున్సిపాలిటీలలో ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గద్వాల పురపాలిక పరిధిలోని దౌదర్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఐజ జెడ్పిహెచ్ఎస్‌లో, పర్దిపురం అంగన్వాడి భవనంలో,శాంతినగర్ జెడ్పిహెచ్ఎస్‌లో, అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది, ఓటర్లు సెల్ ఫోన్స్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకురాకూడదని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్యను సరిచూసుకొని ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు ఎస్పి శంకర్, డిఎస్పి మొగిలయ్య, ఆయా మున్సిపాలిటీల ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి, ఫిబ్రవరి 11(జనం సాక్షి)



సంగారెడ్డి మున్సిపాలిటీలోని 31వ వార్డు పరిధిలో విద్యానగర్‌లోని సెయింట్ ఆంథోనీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా, ఓటర్ కంపార్ట్మెంట్, బ్యాలెట్ బాక్స్ తదితర ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ కేంద్రం లోపల, బయట భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌ను నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. పోలింగ్ ముగిసే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అడిషనల్ కలెక్టర్‌కు సూచించారు.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిద్దిపేట కలెక్టర్**

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 11 : చేర్యాల మున్సిపాలిటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-పెద్దమ్మగడ్డ, పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ స్టేషన్ లలో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. జిల్లాలో దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ మున్సిపాలిటీలలో 72 వార్డులలో 176 పోలింగ్ కేంద్రంలలో ఓటింగ్ సరళి సజావుగా జరుగుతుందని తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ బూత్ లకు వచ్చి వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అక్కడక్కడ వైద్య శిబిరం, బిఎల్ఓ స్లిప్ పంపిణీ పోలింగ్ కేంద్రం లోపల ఉండడం చూసి ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే కేంద్రం బయటకు మార్చాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్



సిబ్బందికి మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందజేయడంలో లోటు పాట్లు జరగకుండా నిన్నటి రోజు అక్కడక్కడ జరిగిన భోజన లోపాలు జరగకుండా చూసుకోవాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో 100 మీటర్ల వరకు వాహనాలను అనుమతి లేదని వృద్ధులను వికలాంగులను వీల్ చైర్ ద్వారా లోపలికి తీసుకురావాలని, ఫోన్ ఎవ్వరిని అనుమతి లేదని పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏసీపీ వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, తహసిల్దార్ దిలీప్ నాయక్, ఆర్ఐ రాజేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ముగిసిన మున్సిపల్ 'రణం'..



**బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భాగ్యం!**

**మహబూబ్ నగర్ జిల్లాలో 69.5% పోలింగ్ నమోదు..**

**ఎల్లుండి తేలనున్న జయాపజయాలు**

మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 (జనం సాక్షి): మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు జిల్లాలోని మున్సిపాలిటీల సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, జిల్లా వ్యాప్తంగా ఓటర్ల ఉత్సాహం మధ్య సాగింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న వారికి అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో అభ్యర్థుల భవిష్యత్తు మిగతా5లో

## 5.5 లీటర్ల మద్యం పట్టివేత

నారాయణపేట పిబ్రవరి11(జనం సాక్షి): మధ్యాహ్నం 12.30 గ 'లకు నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్డులో అనధికారిక మద్యం అమ్మకాలపై బుధవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు దాడులు నిర్వహించారు. దాడుల సమయంలో 22 లీటర్ల బీరు మరియు 5.5 లీటర్ల మద్యం, మొత్తం (27.5) లీటర్లు/ ( మొత్తం 63 మద్యం సీసాలు) స్వాధీనం చేసుకోబడినవి. నిందితుల గురించి విచారణ కొనసాగుతుంది. రెండు కేసులు నమోదు చేయబడినవి. వీటి విలువ అధికారికంగా 11,500/- వరకు ఉంటుంది..



## ఘర్షణ మధ్యలో కొనసాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

**జగ్గారెడ్డి పోలీసులపై ఆగ్రహం**

**కాంగ్రెస్ ,బిజెపి, ఎంఐఎం, ఘర్షణ**

**పోలీసులు ఘర్షణ స్థలానికి చేరుకొని చదరగొట్టారు**

**దొంగ ఓట్లు వేస్తున్నారని నేపథ్యంతో ఘర్షణలు**



సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి) సంగారెడ్డి మున్సిపాలిటీలో ఘర్షణ మధ్య కొనసాగిన మున్సిపల్ ఎన్నికలు పోలింగ్ సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం సంగారెడ్డి 38 వార్డులకు పోలింగ్ నిర్వహించారు. మిగతా2లో





## పాఠశాలను తనిఖీ చేసిన సర్పంచ్ : అన్నాడి శ్రీజ

కోహెడ ఫిబ్రవరి 11 (జనంసాక్షి): మండలంలోని వింజపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సర్పంచ్ అన్నాడి శ్రీజ-జీవన్ రెడ్డి పాలకవర్గంతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులతో మాట్లాడుతూ మీరందరు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత రంగాలలో రాణించాలని సూచించారు. అలాగే పాఠశాల లో అందించే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని విద్యార్థులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అన్నారు. లేదంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటస్వామి, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయికి ఎంపిక




చిలప్ చెడ్,11ఫిబ్రవరి జనంసాక్షి : రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి మెదక్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉషు మెదక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి పోచయ్య ఆకాంక్షించారు. బుధవారం నాడు మండల కేంద్రమైన చిలప్ చెడ్, శీలం పల్లి గ్రామ శివారులోని గల రైతు వేదికలో సెకండ్ సీజన్ సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లాస్థాయి ఉష్ను మార్షల్ ఆర్ట్స్ క్రీడ ఎంపికలను నిర్వహించారు. ఇందులో జిల్లాకు చెందిన పలు మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి పలువురు ప్రథమ స్థానంలో గెలిచారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 20 నుంచి 22 వరకు హైదరాబాద్ పట్టణంలో గల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సెకండ్ సీజన్ సీఎం కప్ పోటీలలో పాల్గొననున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు నవీన్, రాజు, షాదుల్లా, మహేష్ గౌడ్, హరిప్రసాద్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట ఫిబ్రవరి 11 (జనం సాక్షి)
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైన ఆయుధమని, ప్రతి ఓటరు తప్పకుండా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సదాశివపేటలో ఎగిరేది బిఆర్ఎస్ జెండా అని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు అవగాహనతో ఓటు వేసి, అభివృద్ధి కోరే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.



## ఆరోగ్య ఉపకేంద్రంలో సమకూరిన సౌకర్యాలు

**ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్**

న్యాల్ కల్, ఫిబ్రవరి 11, (జనం సాక్షి) : బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు మరింతగా మెరుగైన చికిత్సలు అందించేందుకు నిర్మాణం చేపట్టిన ఆరోగ్య ఉప కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా కనీస సౌకర్యాలు లేక ఆరోగ్య సిబ్బంది, బాలింతలు, గర్భిణీలు ఇబ్బందులకు గురయ్యారు. పారిశుద్ధ్యం లోపించి దుర్వాసన నెలకొనడంతో చికిత్సలకు ఎంత మాత్రం సౌకర్యంగా లేని కారణంతో బాలింతలు, గర్భిణీలకు సమీపంలోని అంగన్వాడి కేంద్రాల్లో చికిత్సలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. బుధవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ జ్యోతిలక్ష్మి కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు తాజా సర్పంచ్ బేగరి జ్యోతిలక్ష్మి చొరవతో స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఆరోగ్య ఉప కేంద్రంలో, ఆవరణలో అధ్వానంగా మారిన పారిశుధ్యన్ని మెరుగుపరిచారు. త్వరలోనే విద్యుత్ అధికారులతో చర్చించి ఆరోగ్య ఉప కేంద్రంలో విద్యుత్ సౌకర్యాన్ని, త్రాగునీటి సమస్యను ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ మేరకు ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది సరళ,




రేణుక, వినోదలు సర్పంచు జ్యోతిలక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్ ను సత్కరించారు. కేంద్రంలో బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అవసరమైన చికిత్సలు చేపట్టాలని సర్పంచ్ సూచించారు.

## శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు



వెల్దండ ఫిబ్రవరి 11 (జనంసాక్షి):
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం జేపల్లి గ్రామ వాస్తవ్యులు గునుగంటి మధుసూదన్ రావు అమ్మవారికి 14 పట్టు చీరలు సమర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా స్వామివారి సన్నిధిలో



జరుగు వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నాని సంతోషం వ్యక్తం చేశారు. మధుసూదన్ రావుకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి సేవలో విశేషంగా పాల్గొంటూ.. ప్రతి శుక్రవారం, దేవీ నవరాత్రులు, శ్రావణమాసం, కార్తీక మాసం, విశేష పర్వదినములకు, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పట్టుచీరలు, పూలమాలలు సమర్పిస్తూ విశేష పూజలు నిర్వహిస్తున్నారని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ రెడ్డి, ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ,సురేష్ శర్మ, నరహరి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ చుక్క రాజు తండ్రి మృతి

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే**

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 11 జనంసాక్షి
వనపర్తి పట్టణం ఒకటవ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీలో ఉన్న చుక్కరాజు గారి తండ్రి చుక్క సత్యం ఈరోజు ఉదయం 6 గంటల ప్రాంతంలో ఆకస్మికంగా మృతి చెందారు.

విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వెంటనే ఆ బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు. చుక్క సత్యంమృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉదయం వరకు బాగానే ఉన్నారని ఎన్నికల్లో నిలబడ్డ తన కొడుకును రాజును,పోలింగ్ ఉండడంతో ఆశీర్వదించి పంపారని, అనంతరం గుండెల్లో ఏదో దడగా ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించిన ఫలితం దక్కలేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చుక్క సత్యం, మృతి అందరికీ



ఆవేదన కలిగించే విషయమేనని అయినా విధిరాతను ఎవరు తప్పించుకోలేరని రాజు కుటుంబానికి తాను అండగా ఉన్నానని ఇకపై ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య, మైనార్టీ నాయకులు రహీం, రఫీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, దేవన నాయుడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణ మధ్యలో కొనసాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్



ఉదయం 7:30 నిమిషాలకు నుండి కొనసాగిన పోలింగ్ కొద్దిగా మందపాటి గ కొనసాగి 10 గంటల తర్వాత పోలింగ్ కేంద్రాలకు భారీగా ఓటర్లు చేరి పోలింగ్ కేంద్రాలు రద్దీగ మారాయి. సంగారెడ్డి పట్టణంలో ని 34 వార్డులో దొంగ ఓట్లు ఏసురన్నారని ఆరోపణలతో కాండేట్ నిలదీయడంతో ఘర్షణ జరిగింది ఈ ఘర్షణలో సీఐ కాంగ్రెస్ అభ్యర్థిని గెంటేయడంతో, అక్కడ జగ్గారెడ్డి చేరుకొని ఘర్షణ వాతావరణం ఏర్పడింది సిఐ పై జగ్గారెడ్డి, పోలీసులపై ఘాటుగా విమర్శించారు.

21 వార్డులో కాంగ్రెస్ బిజెపి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది కాంగ్రెస్ అభ్యర్థులు దొంగ ఓట్లు వేయిస్తున్నారని బిజెపి అభ్యర్థి రోపించడంతో అక్కడ ఘర్షణ జరిగింది. కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు, ఘర్షణ పడ్డారు. పోలీసులు చేరుకొని వాళ్ళని చదరగొట్టారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో 38 వార్డులలో 20 పై వార్డులలో ఘర్షణ వాతావరణంలో పోలింగ్ ఈ ఘర్షణల మధ్య పోలీసులకు సవాలుగా మారింది. 20వ వార్డులో ఎంఐఎం కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య ఘర్షణ, ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు, పోలీసులు చేరుకొని చదరగొట్టారు, అనేక చోట్లల్లు ఇలాంటి ఘర్షణలు నెలకొన్నాయి.

# మహదేవప్ప కుటుంబానికి అండగా ఉంటాం

మృతడి భార్యకు రూ.10 లక్షల చెక్కును అందజేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

మక్తల్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ అభ్యర్థిగా 6వ వార్డు నుండి పోటీ చేసి ఆత్మహత్య చేసుకున్న ఎరుకలి మహదేవప్ప కుటుంబానికి బీజేపీ పూర్తి అండగా ఉంటుందని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. అన్ని విధాల కుటుంబాన్ని అండగా ఉండి ఆదుకుంటామన్నారు. మంగళవారం ఆత్మహత్య చేసుకున్న మహాదేవప్ప కుటుంబాన్ని బుధవారం రోజు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంటు సభ్యులు డికె.అరుణ స్థానిక బీజేపీ నాయకులు కొండయ్యతో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని చందాపూర్ గ్రామంలో మృతుడి కుటుంబాన్ని ఇంటికి వెళ్లి భార్య సత్యమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ పక్షాన రూ. 10 లక్షల చెక్కును మృతుడి భార్య సత్యమ్మకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నుండి పోటీ చేసిన ఎరుకలి మహాదేవప్ప ఆత్మహత్యకు పాల్పడడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. పార్లమెంటు సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ తాను తెలుగులో మాట్లాడడం జరిగిందని ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలనే ఉద్దేశంతోనే అలా మాట్లాడాలని అన్నారు. తాను పార్లమెంటులో ఎరుకలి మహదేవ ఆత్మహత్య సంఘటనను ప్రస్తావించిన తక్షణమే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మక్తల్ వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించమని ఆదేశించారని తెలిపారు. ప్రధానమంత్రి ఆదేశాల మేరకు రాత్రి మక్తల్ రావడం జరిగింది అన్నారు. మున్సిపాలిటీకి దూరంగా ఓ గ్రామంలో రాత్రి బస చేసి ఇక్కడ 6వ వార్డులో పోలింగ్ నిలిపియడం వల్ల ఇక్కడికి వచ్చాను అన్నారు. రాజకీయాల్లో బెదిరింపులు దిగడం మంచిది కాదని అన్నారు. మహాదేవప్ప మరణం బాధాకరమని ఆ కుటుంబం అధైర్యపడకుండా కుటుంబానికి బీజేపీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ



సంఘటన పై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి చట్టరీత్యా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కేంద్ర మంత్రి గంగిపురం కిషన్ రెడ్డి సూచించారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంబడి బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, కొండయ్య, కొత్త కాపు రతంగపాండు రెడ్డి, స్థానిక నాయకులు జి.బలరామిరెడ్డి, జయానందన్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్, బ్యాటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవ వేడుకలకు

# అంబ భవాని దేవాలయం ముస్తాబు

**ఫిబ్రవరి 24న శ్రీ అంబ భవాని దేవాలయ స్వర్ణోత్సవ వేడుకలు**

**అర్థ శతాబ్దపు ఆధ్యాత్మిక ప్రస్థానం అంబ భవాని దేవాలయం**


**భక్తుల సహకారం కోరుతున్న నిర్వాహకులు**



జడ్చర్ల, ఫిబ్రవరి 11 (జనంసాక్షి): జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట శ్రీ అంబ భవాని, వాసవి మాత దేవాలయం అరుదైన మైలురాయిని చేరుకుంది. ఈ ప్రసిద్ధ ఆలయం నిర్మించి 50 వసంతాలు పూర్తి కావస్తున్న తరుణంలో స్వర్ణోత్సవ వేడుకలకు రంగం సిద్ధమైంది. ఈ నెల ఫిబ్రవరి 24న నిర్వహించనున్న స్వర్ణోత్సవ పండుగ కోసం ఆలయ పరిసరాలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దేవాలయంలో పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ మేరకు దేవాలయ పునరుద్ధరణకు భక్తులు సహకరించాలని కోరారు.



**అర్థ శతాబ్దపు ఆధ్యాత్మిక ప్రస్థానం:** 1975వ సంవత్సరంలో కావేరమ్మపేటకు చెందిన వలకొండ బాలయ్య, అనంతయ్య, వెంకటయ్యలు భక్తి శ్రద్ధలతో శ్రీ అంబ భవాని, శ్రీ వాసవి మాత దేవాలయాన్ని నిర్మించారు. నాటి నుండి నేటి వరకు ఈ ఆలయం స్థానిక భక్తుల పాలిట కల్పవల్లిగా, ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోంది. ఐదు దశాబ్దాల పాటు నిరంతర పూజలందుకుంటున్న అమ్మవార్ల చెంత ఈ 50 ఏళ్ల స్వర్ణోత్సవ పండుగను నిర్వహించడం విశేషం. **ఫిబ్రవరి 24న స్వర్ణోత్సవ వేడుకలకు ఏర్పాట్లు:**



50 వవార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు దేవాలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించనున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతులను ఏర్పాటు చేస్తున్నారు. దేవాలయ ప్రాంగణంలో పునరుద్ధరణ పనులు చేపట్టారు.భక్తుల సహకారం కోరుతున్న నిర్వాహకులు:

ఈ చారిత్రాత్మక 50 ఏళ్ల వార్షికోత్సవ మహోత్సవాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్వహించేందుకు, దేవాలయ పునరుద్ధరణ పనులకు భక్తులు, దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందించి, ఫిబ్రవరి 24న జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

**గ్రామానికే గర్వకారణం:** ఐదు దశాబ్దాల కిందట మా పూర్వీకులు నెలకొల్పిన ఈ దేవాలయం నేడు 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం మా వంశస్థులకే కాకుండా ఊరి ప్రజలందరికీ గర్వకారణం. స్వర్ణోత్సవ వేడుకలు మన ఊరి ఐక్యతకు, భక్తికి ప్రతీకగా నిలవాలని, ఈ వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొని, మీ వంతు సహకారాన్ని అందిస్తూ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామని ఆలయ నిర్వాహకులు, వలకొండ మహేష్, కావేరమ్మపేట, జడ్చర్ల పేర్కొన్నారు.

# పోలింగ్ బూత్‌ల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు



గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 11 (జనం సాక్షి)

ఎన్నికల ఓటింగ్ సందర్భంగా బుధవారము జిల్లాలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అలంపూరు,శాంతినగర్, ఐజతో పాటు గద్వాలలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గద్వాల పట్టణంలోని కిష్టారెడ్డి బంగ్లాలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రంలో ఏఎన్ ఎం అలివేలు, ఆశా వర్కర్ల పద్మ, సుజని, బిఎల్ఓ అరుణ తదితరులు పాల్గొన్నారు. బీరెల్లి చౌరస్తా లోని విశిష్ట స్కూల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ నందు ప్రథమ చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎన్‌సివిడిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న తనిఖీలను నిర్వహించారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**– డీసీసీ జిల్లా చైర్మన్ డాక్టర్ సంతోష్ కుమార్**



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 11 : ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని జనగామ జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డాక్టర్ ఏడెల్లి సంతోష్ కుమార్ అన్నారు. చేర్యాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం 7వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# విజయమ్మ కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ఖిల్లా ఘనపురం 11, ఫిబ్రవరి, (జనం సాక్షి): ఖిల్ల ఘణపురం మండల కేంద్రానికి చెందిన తన పెదనాన్న కుమారుడు భాస్కర్ రెడ్డి గారి సతీమణి విజయమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది, విషయం తెలుసుకున్న వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి విజయమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తనకున్న ఇద్దరు కొడుకులు తల్లి లేని పిల్లలుగా అయిపోయారని ఆవేదన వ్యక్తం చేసిన భాస్కర్ రెడ్డిని ఓదారుస్తూ తన కుటుంబానికి ఎల్లవేళలా తను అండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో గంజాయి రమేష్, నాయకుడు లక్ష్మారెడ్డి, ఆగారం ప్రకాష్, శ్రీరాములు పాల్గొన్నారు.

# శివ స్వాములకు పండ్లు పంపిణీ




అచ్చంపేట ఫిబ్రవరి 11 (జనం సాక్షి) : వాసవి క్లబ్ 108 వనిత కల్వకుర్తి ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రానికి పాదయాత్ర స్వాములకు మన్ననూరుకు ఉత్తరాన బ్రహ్మగుడి సమీపంలో పండు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ గవర్నర్ కల్మిచర్ల రమేష్, శ్రీనివాస్ విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు సంబు వెంకటరమణ ఆర్యవైశ్య మహాసభ నాయకులు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు సభ్యులు కల్మిచర్ల స్రవంతి బాదం సాయి లక్ష్మి గోవింద మౌనిక ఆసుపత్రి కల్పన హరీష్ అనిల్ సంతోష్ మాసిపెద్ది రవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. 800 మంది స్వాములకు ఐదు రకాల పండ్లు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.

# కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం

**పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం**

**విద్యుత్ ప్రైవేట్ చేసే చట్టాన్ని రద్దు చేయాలి**

**2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**

**సమ్మెకు సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దత్తు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి) కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం-2025, విబి జి-రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎన్ఐసిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. నేడు స్థానిక కార్యాలయంలో రేపు ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాలు, రైతు సంఘాలు చేస్తున్న సమ్మెకు మద్దత్తుగా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకు వస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు.వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులు, కూలీలు, కార్మికుల సమస్యల పై ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్తంగా జరుగు సమ్మె ను జయప్రదం చేయాలని అన్నారు.

# వాట్సాప్‌లో సీఎంను దూషిస్తూ వీడియోలు పోస్ట్ చేసిన వ్యక్తి అరెస్ట్

**- వెల్దండ ఎస్సై - కురుమూర్తి**



వెల్దండ ఫిబ్రవరి 11 ( జనంసాక్షి ) : నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని ఓ వ్యక్తి ఈనెల 9న సోమవారం వాట్సప్ గ్రూపులలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశిస్తూ ఒక వ్యక్తి అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ వీడియోలను పోస్ట్ చేయడం జరిగింది. దీనిపై విచారణ జరిపిన పోలీసులు కేసు నమోదు చేసి బుధవారం కల్వకుర్తి కోర్టులో హాజరు పరచగా.. అతనికి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని ఎస్సై కురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో ఎదుటి వ్యక్తులను అవమానపరిచే విధంగా గానీ, కించపరిచే విధంగా గాని, వీడియోలను పోస్ట్ చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా శివస్వాముల మహా పడిపూజ



రాజాపూర్, ఫిబ్రవరి, 11(జనంసాక్షి) : మండల పరిధిలో ని రంగారెడ్డిగూడ, సింగమ్మగూడ ఖానాపూర్ గ్రామాలలో శివ స్వాముల మహా పడిపూజ ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మహా పడిపూజలో స్వాములు, గురు స్వాములు వాసుదేవ్ గురు స్వామి, ప్రసాద్ గురు స్వామి ఆధ్వర్యంలో మండల దీక్ష పూర్తి చేసుకొని, అంగరంగ వైభవంగా ఆటపాటలతో మర్మోగిన శివస్వాముల ఆధ్వర్యంలో శివపార్వతుల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సర్పంచ్ పూజారి శేఖర్ , డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్ , ముస్తాఫా , ఖానాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో 81.09 శాతం పోలింగ్



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11 (జనం సాక్షి): మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని మెదక్, నర్సాపూర్, రామయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలలో 75 వార్డులు ఉండగా, మెదక్ మున్సిపాలిటీలోని 32 వ వార్డు ఏకగ్రీవం అయింది. మిగతా 74 వార్డులకు గాను బుధవారం పోలింగ్ జరగగా మెదక్ మున్సిపాలిటీలో 80.75 శాతం, నర్సాపూర్ మున్సిపాలిటీలో 78.61 శాతం, రామయంపేట మున్సిపాలిటీలో 84.84 శాతం, తూప్రాన్ మున్సిపాలిటీ 81. 30 పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదరపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు.



# ట్రాక్టర్- ఆటో ఢీ

## ఇద్దరు శివ స్వాములు మృతి






వెల్దండ ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్ర గ్రామ శివారులో కల్వకుర్తి– హైదరాబాద్ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు శివ స్వాములు మృతి చెందారు. కొట్ర గ్రామ శివారులో ఉన్న కేసిఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళుతున్న ఆటో.. కల్వకుర్తి నుంచి కొట్ర వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొన్నాయి. ఆటోలో ప్రయాణిస్తున్న వనపర్తి జిల్లా పాండవుల మండలం తెల్ల రాళ్లపల్లి తండాకు చెందిన కేతావత్ సురేష్ (30), వికారాబాద్ జిల్లా బొమ్రాస్ పేట మండలం ఎరుపు మల్ల గ్రామానికి చెందిన కడమంచి సత్యనారాయణలు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మీరు హైదరాబాద్ లోని బీరంగూడలో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. శివమాల ధారణ వేసి శ్రీశైలానికి బయలుదేరుతున్న సమయంలో మృతి చెందడంతో ఇద్దరి కుటుంబాల విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు ఎస్సై కురుమూర్తి ఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

# కారు బైకుడి వ్యక్తికి తీవ్ర గాయాలు



మిడ్జిల్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి) మండలంలోని వాడ్యాల్ గేటు దగ్గర జడ్చర్ల. కల్వకుర్తి. ప్రధాన రహదారిపై కారు. బైకు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శివ స్వాములు శ్రీశైలం కు వెళ్తుండగా. వాడ్యాల గ్రామానికి చెందిన తిరుమన్ దాస్ శంకరయ్య గౌడ్. ద్విచక్ర వాహనంపై వాడ్యాల గ్రామానికి వెళుతుండగా జడ్చర్ల నుండి కల్వకుర్తి వైపు వెళుతున్న కారు. ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనంతరం సాములు వెళుతున్న కారును పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నారాయణపేట పిబ్రవరి11(జనం సాక్షి) అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) సమావేశం నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ అమెరికాతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని, విత్తన, విద్యుత్, మార్కెట్ చట్టాలను ఉపసంహరించుకోవాలని ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతాంగానికి,కార్మిక వర్గానితో యావత్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా స్వేచ్ఛ వానిజం ఒప్పందం చేసుకుంది ఇదే కనుక అమలు జరిగితే అమెరికాకు సంబంధించిన మొక్కజొన్న పత్తి సోయాబీన్ తదితర పంటలతోపాటు పాల పదార్థాలు ఎటువంటి దిగుమతి సుంకము లేకుండా పెద్ద ఎత్తున మన దేశానికి దిగుమతి అవుతాయి అమెరికాలో వ్యవసాయ రంగానికి 50% సబ్సిడీలు ఇస్తుంది మన దేశంలో వ్యవసాయ రంగానికి మన ప్రభుత్వం మూడు శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుంది మన దేశ వ్యవసాయ ఖర్చులతో పోలిస్తే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా చౌకగా ఉత్పత్తి అయిన వ్యవసాయ ఉత్పత్తులు మన దేశంలోకి విచ్చలవిడిగా దిగుమతి అవుతాయి మన దేశంలో పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పండించిన పంటను అమ్ముకోలేక దేశ రైతాంగం దివాలా తీసే పరిస్థితులు ఏర్పడతాయి దేశ జనాభాలో అర్వైఐదు శాతం మంది వ్యవసాయాశీ పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు చిన్నాభిన్నామవుతాయి కాబట్టి ఈ ఒప్పందాలను రద్దు చేసుకొని రైతులు పండించిన మన దేశ ఉత్పత్తులకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు అనేక పోరాటాలు కొనసాగించి స్వాతంత్రానికి పూర్వం సాధించుకున్న లేబర్ చట్టాలను హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌గా తీసుకురావడం కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వంలోకి నెట్టడమేనని దీన్ని వెంటనే ఉపసవారించుకొని పాత చట్టాలు కొనసాగించాలని అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయు కె ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, కృష్ణయ్య, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, బి నారాయణ, ఎ రాములు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ సుందర్ రాజ్ మృతి

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**



అమీన్పూర్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి) రామచంద్రపురం మండలం ఆంధ్రజ్యోతి దిన పత్రిక సీనియర్ జర్నలిస్ట్ సుందర్ రాజ్ మరణం పట్ల పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుగా పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. నిబద్ధత కలిగిన జర్నలిస్టు సుందర్ మరణం పాత్రికేయ లోకానికి తీరని లోటని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## భక్తులకు ఇబ్బందులు కాకుండా పార్కింగ్ ఏర్పాట్లు



అమీన్పూర్, ఫిబ్రవరి 11(జనం సాక్షి) శివరాత్రి ఉత్సవాలకు బీరంగూడ గుట్టపై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆలయానికి ఎడమవైపున ఖాళీ స్థలంలో మట్టిని వేసి చదును చేసి పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పరిధిలో పార్కింగ్ సరైన ఏర్పాట్లు లేక ప్రతి ఏటా భక్తులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయనతోపాటు ఆలయ కమిటీ సభ్యుడు కుమ్మరి మహేష్ స్థానికులున్నారు.

## వనదుర్గమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే

పాపన్నపేట, ఫిబ్రవరి 11 (జనంసాక్షి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. బుధవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు



**ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగాలి**
**– మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి11 జనంసాక్షి ఎన్నికలు, ప్రజాస్వామ్యయుతంగా,ే స్వచ్ఛగా,నిష్పక్షపాతంగా జరగాలని,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ,మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వనపర్తి 23వార్డు బూతు నం 1 లో ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడారు. నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా,నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

**మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు**



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11 (జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ గాంధీనగర్ వార్డ్ నెంబర్ -18 పోలింగ్ స్టేషన్ నెంబర్ 35 వద్ద కలెక్టర్ దంపతులు సామాన్య ఓటరుల్లా వరుసలో నిలబడి ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ**

మెదక్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి): మెదక్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో ఆదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ వార్డ్ నెంబర్ -05 పోలింగ్ స్టేషన్ నెంబర్ 09 వద్ద అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు



**ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్**

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 8 (జనం సాక్షి); గద్వాల మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 03 పిజెపి కాలనీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రములో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నిర్భయంగా ఓటు వేయాలని స్థానిక సుపరిపాలనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును నియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అన్ని పోలీస్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, వృద్ధుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంప్స్ నిర్మించడమే కాక వీల్ చైర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 17 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ స్టేషన్ లొ అక్కడి అధికారులకు చూయించి ఓటర్లు తమ ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్**



మల్దకల్ ఫిబ్రవరి 11 (జనంసాక్షి) గద్వాల మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 03 పిజెపి కాలనీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రములో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 17 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి పోలింగ్ స్టేషన్ లొ అక్కడి అధికారులకు చూయించి ఓటర్లు తమ ఓటు వేసేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి**

చేర్యాల ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డులోని యాదవ నగర్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, తనయుడు కొమ్మూరి రాజేష్ రెడ్డి బుధవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## బ్యాలెట్ బాక్స్‌లో భవితవ్యం

**ఫలితాలు... ప్రతికూలమా!**

పెబ్బేరు ఫిబ్రవరి 11 (జనం సాక్షి) మున్సిపల్ ఎన్నికల పర్వం ముగిసింది. బ్యాలెట్ బాక్స్ లో భవితవ్యంపై అభ్యర్థులకు ఆందోళన మొదలైంది. ఫలితాలు అనుకూలమా ప్రతికూలమా చర్చ మొదలైంది. పది రోజులపాటు టెన్షన్ టెన్షన్తో వార్డుల వారిగా ఓటర్లను అభ్యర్థులు ఎన్నో రకాలుగా ప్రభావితం చేశారు. అభ్యర్థులు నమ్మకాన్ని నిలబెడతారా అమ్ము చేస్తారా అన్నది మరో 24 గంటల్లో తేలనుంది. ఎన్నికల్లో గెలుపొంది వార్డ్ కౌన్సిలర్లు గా గెలుపొందే వారికి ఆనందం ఓటమిపాలైన వారికి విషాదం కానుంది. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ గెలుపు పై విశ్వాసంతోనే ఉన్నారు. ఓటర్లకు ఎన్నో తైలాలు అందించిన విశ్వాసం నింపుతారా అన్నదే అభ్యర్థుల ఆందోళన.

**పోటా పోటీ...**

కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా తలపడ్డాయి. హస్తం హవా, కారు?లో కంగారు ఉన్నప్పటికీ బిజెపి,ఎ ఐ ఎఫ్ బి పార్టీలో కూడా ఒకటి రెండు స్థానాలకే పరిమితం కానుంది. ఏది ఏమైనా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకోవాలంటే బలబలాలు ఇప్పటివరకు సందిగ్ధంగా నెలకొంది. ఎవరి అంచనాలు వారివే అయినప్పటికీ ఈనెల 13న ఎన్నికల ఫలితాల ప్రక్రియతో వెల్లడి కానుంది.






## ముగిసిన మున్సిపల్ 'రణం'..

**ఇప్పుడు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.**

పోలింగ్ గణాంకాలు (జిల్లా సగటు 69.5%):

జిల్లా వ్యాప్తంగా పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తే, గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు భారీగా తరలివచ్చారు. దేవరకద్ర: జిల్లాలోనే అత్యధికంగా 85.51% పోలింగ్ నమోదైంది.భూత్పూర్: ఇక్కడ 84.58% ఓటింగ్ జరిగింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్: పట్టణ ప్రాంతంలో పోలింగ్ శాతం కొంత తక్కువగా 67.73% వద్ద నిలిచింది. ఇక్కడ మొత్తం 1.94 లక్షల మంది ఓటర్లకు గానూ 1.31 లక్షల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.







**తొలుత ప్రశాంతం.. చివర్లో ఉద్రిక్తత**

పోలింగ్ ఉదయం వేళ ప్రశాంతంగా ప్రారంభమైనప్పటికీ, సమయం గడిచేకొద్దీ జిల్లా వ్యాప్తంగా రాజకీయ వేడి పెరిగింది. పలు చోట్ల ప్రధాన పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా 53వ డివిజన్ చాణిక్య స్కూల్ సమీపంలో ఒక అభ్యర్థి పోలింగ్ కేంద్రం ముందే కుర్చీ వేసుకుని ఓటర్లను ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. జిల్లాలోని కొన్ని వార్డుల్లో నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో స్వల్ప ఘర్షణలు నమోదయ్యాయి. అయితే, పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని



అదుపులోకి తేవడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది.

**నువ్వా-నేనా అన్నట్లు ప్రచారం :**

ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రచార పర్వం హోరాహోరీగా సాగింది. సవాళ్లు, ప్రతిసవాళ్లు, విమర్శలతో రాజకీయం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు పార్టీలు వేసిన వ్యూహాలు, ఇచ్చిన హామీలు ఎంతవరకు పనిచేశాయో మరికొద్ది గంటల్లో తేలనుంది.

**13న ఓట్ల లెక్కింపు :**

ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో భద్రపరిచారు. ఈ నెల 13వ తేదీన (శుక్రవారం) ఓట్ల లెక్కింపు జరగనుంది. ఆ రోజే మున్సిపల్ పీఠాన్ని ఏ పార్టీ దక్కించుకోబోతుందో, అభ్యర్థుల అదృష్టం ఎలా ఉందో స్పష్టత రానుంది. అప్పటి వరకు అభ్యర్థుల్లోనూ, అటు ప్రజల్లోనూ ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది.







# కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి.. తండ్రికి తలకొరివి పెట్టిన తనయుడు

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 11 : అనారోగ్యంతో మృతి చెందిన తండ్రి బింగి రామలింగం (33)కి 11ఏండ్ల తనయుడు నంద కిషోర్ తలకొరివి పెట్టిన ఘటన బుధవారం చేర్యాల మండలంలోని చుంచనకోటలో జరిగింది. ఈ సంఘటన చూసిన బంధువులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టారు. మృతునికి తల్లిదండ్రులు, భార్య, ఓ కుమారుడు, ఓ కుమార్తె, ఉన్నారు. బ్రతుకు దేరువు కోసం పల్లె నుంచి పట్నంకు వెళ్లి హమాలీ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఒక్కసారిగా చాతి నొప్పితో శ్వాస ఆడక అకస్మాత్తుగా మృత్యువు వెంటాడింది. అతి చిన్న వయసులో కుటుంబ పెద్ద దిక్కైన తండ్రిని కోల్పోయి అనాథలుగా మారి చిన్న చేతులతో తలకొరివి పెట్టడంతో కన్నీటి పర్యంతమయ్యారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన




కృష్ణ, ఫిబ్రవరి 11 (జనం సాక్షి)

:కృష్ణ మండలం కున్సీ గ్రామంలో బుధవారం హౌసింగ్ పిడి శంకర్ ,ఏఈ ఆంజనేయులు, మాగనూర్ మండల ఏఈ సాయి కార్తీక్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ పల్లె సురేష్. పరిశీలించారు. కృష్ణ, హిందుపూర్, కున్సి గ్రామంలో కురువ మాదేవమ్మ పల్లె శరణమ్మ, ఇంటిని పరిశీలించారు.లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో వినోద్ కుమార్ నిస్వార్థ సేవ

**- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి - ప్రతిపక్షాలను తిప్పుకొడుతూ ప్రచారం**



మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11(జనం సాక్షి): మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన టిపిసిసి కార్యదర్శి, న్యాయవాది యస్ వినోద్ కుమార్ నిస్వార్థ సేవలను అందిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలో మొత్తం 60 వార్డు వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎన్నికల బరిలో అనేకమంది హేమాహేమీలు పోటీలో ఉన్నప్పటికిని వినోద్ కుమార్ మాత్రం ఏ వార్డు నుంచి కూడా పోటీ చేయకుండానే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే చాలని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు అడుగుతున్నారు. మారేపల్లి సురేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాదిరి, ఎంపీ వెంకటేష్, గోపాల్ యాదవ్ వంటి ప్రముఖులు పోటీలో ఉన్నారు. వీరితో కలిసి పనిచేసిన వినోద్ కుమార్ మాత్రం ఎలాంటి ఆశించకుండానే కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మహబూబ్నగర్ కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందుతుందని అందుకోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో కార్పొరేషన్ పై జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో తుక్కాపూర్‌ను అభివృద్ధి పథకంలో తీసుకు వెళ్తా

**తుక్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు**




మెదక్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి): నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన చోట సిసి రోడ్ల నిర్మాణాలు చేపడతామని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్సీ కాలనీ కరెంటు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన కరెంటు పోల్లను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. ఈ గ్రామ సభకు గ్రామానికి సంబంధించిన అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సిఏ, అంగన్వాడీ టీచర్, విద్యుత్ సిబ్బంది, నీటి సరఫరా సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని వారి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉపసర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు దొడ్ల చంద్రకళ రాజప్ప,సుధాకర్, అంజయ్య మమతా శ్రీనివాస్, గంగయ్య, నవీన్ కుమార్ సంగీత , గ్రామ పెద్దలు దత్తురావు,సిద్దప్ప మల్లప్ప, మంగళి కృష్ణ మంగలి పండరి శివాజీ,దిగంబర్, సీకయ్య, ఎలుక చంద్రయ్య, రామకృష్ణయ్య విష్ణువర్ధన్ మంగళ్ నరసింహులు ఆయిల్ శేఖర్ అజయ్ పాల్గొన్నారు.

# గ్రామీణ నేపథ్యం నుండి ఉస్మానియా వరకు రామ్ పెరుమాండ్ల






ఊర్కొండ ఫిబ్రవరి 11 (జనం సాక్షి) మాదారం గ్రామం నుండి ఉస్మానియా యూనివర్సిటీ వరకు అందరి మన్ననలు పొందుతూ ఉన్నత స్థాయికి ఎదిగారు రామ్ పెరుమండ్ల. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని మాధారం గ్రామానికి చెందిన రామ్ పెరుమాండ్ల 9,10 వ తేదీలలో హైదరాబాదులో జరిగిన 2వ తెలుగు సాహిత్య మహా సభలలో కవిత్వం చదువుటకు ఎంపిక అయ్యారు.రాష్ట్ర స్థాయి వేదికలలో మన ఊర్కొండ మండలం నుంచి సాహిత్యంలో విశేషం గా రాణిస్తున్న రామ్ పెరుమాండ్ల ను పలువురు అభినందిస్తున్నారు. కవిగా , రచయితగా, డైరెక్టర్ గా , వైస్ ప్రిన్సిపాల్ గా అన్ని సేవలు అందించడం సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. ప్రస్తుతం శ్రీ వెంకట బలరామయ్య స్కూల్ లో వైస్ ప్రిన్సిపల్ గా పని చేస్తున్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నతంగా ఎదగాలని మండల ప్రముఖులు తెలియ జేశారు. మండలం నుండి ఉస్మానియా యూనివర్సిటీ వరకు ఎదిగిన రామ్ పెరమండ్లను పలువురు అభినందించారు.




# వ్యక్తిపై కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై కే రాణి

వీపనగండ్ల, ఫిబ్రవరి 12( జనం సాక్షి ) వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం తండాకు చెందిన రత్లావత్ సునాలి మహిళ ఫిర్యాదు మేరకు రత్లావత్ ప్రకాష్ వ్యక్తి పైన కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై కె. రాణి తెలిపారు. బాధితురాలి వివరాల ప్రకారం 16 సంవత్సరాల క్రితం నా భర్త చనిపోయారని, అన్నదమ్ముల భూమి తగాదాల విషయం మనసులో పెట్టుకొని కోపంతో బుధవారం ఉదయం మహిళ ఇంటిలో ఉండగా బాధితురాలి బావ కుమారుడైన రత్లావత్ ప్రకాష్ నా పైన దాడి చేశారని, లైంగికంగా వేధించాడని బాధితురాలు ఫిర్యాదు మేరకు రత్లావత్ ప్రకాష్ వ్యక్తి పైన ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

# కౌంటింగ్ సిబ్బంది శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి

**జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి11(జనం సాక్షి): మెదక్, రామాయంపేట, తూప్రాన్ నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నియమితులైన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు.

కౌంటింగ్ విధులకు నియమించబడిన సిబ్బందిని వారి సంబంధిత అధికారులు రెండు రోజులపాటు విధుల నుండి విడుదల చేయాలని ఆదేశించారు.

కౌంటింగ్ శిక్షణ తరగతి 12.02.2026 తేదీన ఉదయం 10:30 గంటలకు మెదక్ వెస్లీ జూనియర్ కళాశాల, రామాయంపేట ఎంపీడీవో కార్యాలయం, నర్సాపూర్ బివి.ఆర్.ఐటి కళాశాల, తూప్రాన్ నోబెల్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. నియమితులైన సిబ్బంది అందరూ సమయానికి హాజరై శిక్షణలో పాల్గొనాలని సూచించారు. అలాగే, కౌంటింగ్ విధులు 13 02.2026 తేదీన ఉదయం 7:00 గంటలకు అదే ప్రాంగణంలో ప్రారంభమ వుతాయని, అందరూ తప్పనిసరిగా హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరి సహకారం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్





**వృద్ధుడిని వికలాంగురాలిని ఆప్యాయంగా పలకరించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**వనపర్తి బ్యూరో పిబ్రవరి11జనంసాక్షి**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,ఓటు హక్కు వినియోగించేందుకు విచ్చేసిన వృద్ధ ఓటరు వికలాంగురాలిని ఆత్మీయంగా పలకరించారు. ప్రజల హక్కుల పరిరక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. బందోబస్తులో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు సిఐ,ఎస్ఐ లు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్**



సంగారెడ్డి, ఫిబ్రవరి 11 (జనం సాక్ష)

సదాశివపేట పట్టణంలోని రవీంద్ర మోడల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ బుధవారం సందర్శించి పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, సౌకర్యాలు, భద్రతా చర్యలు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటరు హెల్ప్ డెస్క్, ఓటర్ జాబితాలు, పోలింగ్ బూత్‌ల అమరిక, ఓటింగ్ కంపార్ట్మెంట్, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

**మెదక్ మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ కేంద్రాల పరిశీలించిన జిల్లా ఎస్పీ**

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11 (జనం సాక్షి):

మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బజార్, పిట్లం బేస్, నవాబ్ పేట్, గర్ల్స్ హై స్కూల్, గోల్కొండ విధి, ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు, స్ట్రైకింగ్ ఫోర్స్ మోహరింపు, క్యూలైన్ నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. విధుల్లో ఉన్న



పోలీస్ సిబ్బందితో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది ఉన్నారు.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ**




మెదక్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (జనం సాక్షి):

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ టౌన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అవుసులపల్లి, ఔరాంగాబాద్ గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు ఏర్పాట్లను, ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న తీరును మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, ప్రవేశ--నిష్క్రమణ ఏర్పాట్లు, క్యూ లైన్ నిర్వహణ, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణను సమీక్షించారు.

**ప్రజాస్వామ్యాన్ని బలోపేతంలో ఓటు హక్కు కీలక పాత్ర - జిల్లా అదనపు ఎస్ పి ఎస్ మహేందర్**



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11 (జనం సాక్షి):

ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా అదనపు ఎస్‌పిఎస్. మహేందర్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

**చేర్యాలలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు**

**83.41శాతం నమోదైన ఓట్లు**

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 11 : చేర్యాల పట్టణ కేంద్రంలోని రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ బూత్ లకు వచ్చి వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. 12 వార్డుల్లో 13,777 ఓట్లు ఉండగా 11491 ఓట్లు నమోదయ్యాయి. ఇందులో పురుషులు 5626 మంది ఓటు హక్కును వినియోగించుకోగా స్త్రీలు 5865, 2286 మంది ఓటును వినియోగించుకోలేకపోయారు.





**ప్రశాంతంగా మున్సిపల్ పోలింగ్ - సాధారణ పరిశీలకులు రవి కిరణ్**

మెదక్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11( జనం సాక్షి):

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు సాధారణ పరిశీలకులు రవి కిరణ్ స్పష్టం చేశారు. బుధవారం మెదక్ మున్సిపల్ పరిధిలో ఉన్న పలు వార్డులలో,పోలింగ్ కేంద్రలలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. పోలింగ్ సిబ్బందిని, పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను ఓటింగ్ ఏర్పాట్లు ఎలా ఉన్నాయంటూ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు రవి కిరణ్ మాట్లాడుతూ.. మెదక్ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా రుగుతున్నాయన్నారు. మెదక్ జిల్లా మున్సిపల్ ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని మెదక్ మున్సిపాలిటీలో 100 శాతం ఓటింగ్ జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి,డి ఎస్ పి ప్రసన్న కుమార్, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు ,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

**81.64 శాతం తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్**

తూప్రాన్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి): తూప్రాన్ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 16 వార్డులలో ఉదయం నుండి హోటల్లు ఉత్సాహంగా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లారు. 16 వార్డులలో 20259 హోటల్ ఉండగా 16470 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ కేంద్రంలో 81.30 శాతం పోలింగ్ జరిగినట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఆకుపచ్చ ఫ్లెక్సీ కార్పెట్ తోఎకో ఫ్రెండ్లీ పోలింగ్ కేంద్రంగా ఆకర్షనీయంగా అందంగా తీర్చిదిద్దారు. దీనితో ఓటర్లకు కొత్త అనుభూతి కలిగింది. మున్సిపల్ కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా జరిగాయి.






**ఖేడ్ లోప్రశాంతగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు.**

**72.64 శాతం పోలైన ఓట్లు.**

**బ్యాలెట్ బాక్సులు పాలిటెక్నికల్ కళాశాలకు తరలింపు**

**సబ్ కలెక్టర్ ఉమాహరతి**

నారాయణఖేడ్ జనవరి 11 (జనం సాక్షి)

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా, సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందితో మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో ప్రశాంత వాతావరణంలో మున్సి పాలిటీ ఎన్నికలు జరిగాయి. బుధవారం



ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంత వాతావర ణంలో మురిసింది. నారాయణఖేడ్ పట్టణంలోని 15 వార్డులకు సంబందించిన పోలింగ్ లో భాగంగా 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పురుషులు 6646, మహిళలు6192 మొత్తం 17675 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం పోలైన ఓట్లు 12839 పోలైన ఓట్లు, 1 ఆధార్ ఉండగా, 72.64 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాలను సబ్ కలెక్టర్ ఉమా హారతి పరిశీలించారు.



